పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
శనివారం 9 నవంబర్ 2024 పేజీలు 8

# పోలీస్ స్టేషన్‌లోనే రెడ్ హ్యాండెడ్‌గాఎస్ఐ దొరికిండు




హైదరాబాద్ పెన్ పవర్:నిజామా బాద్ జిల్లా వర్ని మండలం ఎస్ఐ కృష్ణ కుమార్ లంచం తీసుకుంటుండగా ACB అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వర్ని పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ( నవంబర్ 8)న రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఎస్సై బి. కృష్ణ కుమార్ అడ్డంగా అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోయాడు. ఎస్సై ఓ కేసు విషయంలో రూ.20 వేలు ఇవ్వాలని బాధితులను డిమాండ్ చేసినట్లు ఒప్పుకున్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో డబ్బు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. ఆయనపై BNSS సెక్షన్ 35 కింద కేసు నమోదు చేశారు.

-3 లో



# సీఎం రేవంత్ పాదయాత్ర.. మూసీ నీటిని బాటిల్‌లో తీసుకుని పరిశీలించిన సీఎం



- సంగెం నుంచి మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభించిన సీఎం
- సంగెం వద్ద ప్రసిద్ధ శివలింగానికి సీఎం ప్రత్యేక పూజలు
- యాత్రలో పాల్గొన్న రైతులు, కాంగ్రెస్ శ్రేణులు

# ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌పై.. అవగాహన శిక్షణ కార్యక్రమం..




- మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో..
- ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల ఆన్‌లైన్ నమోదుపై కాలేజీల ప్రిన్సిపల్స్‌కు అవగాహన..
- ఈ ఉపకారవేతనాలలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భాగస్వామ్యం..
- ఫీజు బకాయిల నెపంతో ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు..

-2 లో

## ఇంటింటి కుల కుటుంబ సర్వేలో..

# అదనపు కలెక్టర్..



- నిజాంపేట్, దుండిగల్ మున్సిపాలిటీలలో సర్వేను పరిశీలించిన జేసి రాధికా గుప్తా..
- సర్వే నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు..
- ఇతర జిల్లాల్లో నివాసం ఉండేవారు స్వచ్ఛందంగా ఎక్కడైన ఒకచోట మాత్రమే వివరాల నమోదు..

-3 లో

- కనకపు సింహాసన మున' పద్యం సీఎంకు సరిగ్గా సరిపోతుందన్న హరీశ్ రావు
- రేవంత్ రెడ్డి తప్పు మీద తప్పు చేస్తున్నారని మండిపాటు
- మూసీ మురికి నీళ్లతో కడిగినా రేవంత్ నోటి మురికి పోదని వ్యాఖ్య

-2 లో

# కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు



# ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌పై.. అవగాహన శిక్షణ కార్యక్రమం..







- మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో..
- ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాల ఆన్‌లైన్ నమోదుపై కాలేజీల ప్రిన్సిపల్స్‌కు అవగాహన..
- ఈ ఉపకారవేతనాలలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భాగస్వామ్యం..
- ఫీజు బకాయిల నెపంతో ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 8:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాలతో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ విద్యార్థుల ఉపకారవేతనాలు, ఆన్‌లైన్‌లోహా నమోదుపై వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోహానిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు భారత ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ననుసరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానంపై ప్రిన్సిపల్స్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిజిజి ప్రతినిధి వినయ్ కృష్ణ అవగాహన కల్పించారు. ఈ ఉపకారవేతనాలలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40హా శాతం భాగస్వామ్యం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు ఉన్నాయని, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివే ఫైనల్ ఇయర్ ఎస్సీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని అన్నారు.. దానివల్ల విద్యార్థుల ప్లేస్‌మెంట్ విషయంలో చాలాసమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని, వారి స్కాలర్ షిప్పులు కొంత ఆలస్యంగానైన మీ కాలేజీ అకౌంట్లలో జమ అవుతాయని కోరారు.. ప్రతి కాలేజీలలో ఈ ఆన్ లైన్‌హా ప్రక్రియను నిర్వహించేందుకు బాధ్యత గల సిబ్బందిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు.. ఏలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తగా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఏవైనా పొరపాట్లు జరిగితే నోడల్ ఆఫీసర్లదే బాధ్యత అని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో జిల్లాకు సంబంధించిన వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే విద్యార్థులు, ద రెన్యువల్ దరఖాస్తులు కూడా ఈ సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారానే పంపాలన్నారు.హావిద్యార్థుల ఆధార్ నంబర్లను బ్యాంక్ అకౌంట్‌తో సీడింగ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్లే కాకుండా, పోస్టల్ అకౌంట్లను కూడా సీడింగ్ చేయవచ్చని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్స్ సందేహాలను సిజిజి ప్రతినిధితో కలిసి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నివృత్తి చేశారు..



# కేసీఆర్ కాలిగోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోడు

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని... సీఎం తన స్థాయిని దిగజారి మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్టి శుభలగ్నమునం దొనరగ బట్టము కట్టిన వెనుకటి గుణమేల మాను వినురా సుమతీ!' అంటూ పద్యాన్ని కూడా రాసుకొచ్చారు. ఇది ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరిగ్గా సరిపోతుందన్నారు.రేవంత్ రెడ్డి తప్పుమీద తప్పు చేసి వదరబోతులా ప్రవర్తిస్తున్నారని, ఆయన తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. నీ పుట్టిన రోజు నాడు... తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి మీద, నువ్వు చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నీలాగా వికృతంగా మాట్లాడే ముఖ్యమంత్రిని ఈ దేశం ఎప్పుడూ చూసి ఉండదన్నారు. మూసీ నీళ్ళ మురికితో కడిగినా నీ నోరు మురికి పోదని... నీ వంకర బుద్ధి మారదని అన్నారు.

నీలాగా చిల్లరగా మేం మాట్లాడలేమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపిన గంభీరమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ బ్యాగులు మోసి, బ్యాగులు పంచి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర నీదని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. నీ దోపిడీని, నీ దొంగబుద్ధిని నిరూపించి ప్రజా క్షేత్రంలోనే నీకు బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పిచ్చి ప్రగల్భాలు మానుకొని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. నిరంకుశత్వాన్ని మానుకొని నిర్మాణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలన్నారు.

# ఇంటింటి కుల కుటుంబ సర్వేలో.. అదనపు కలెక్టర్..

## నిజాంపేట్, దుండిగల్ మున్సిపాలిటీలలో సర్వేను పరిశీలించిన జేసి రాధికా గుప్తా..

## సర్వే నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు..

## ఇతర జిల్లాల్లో నివాసం ఉండేవారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒకచోట మాత్రమే వివరాల నమోదు..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం నిజాంపేట, దుండిగల్ మున్సిపాలిటీ లలో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ సర్వే నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబ యజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా ముందుగానే తెలయజేయాలన్నారు. ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, ఒక్కొక్కరికి మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు..స్థానికంగా ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒకచోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు, అవసరమైన చోట అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు.. అనంతరం దూలపల్లి, బాచుపల్లిలలో గ్రూప్ –3 పరీక్షలకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పంశీలించారు..





# సీఎం రేవంత్ పాదయాత్ర.. మూసీ నీటిని బాటిల్‌లో తీసుకుని పరిశీలించిన సీఎం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 'మూసీ పునరుజ్జీవ పాదయాత్ర' సంగెం నుంచి ప్రారంభమైంది. మూసీ నీటిని బాటిల్ లో తీసుకుని సీఎం పరిశీలించారు. భీమలింగం వరకు 2.5 కిలోమీటర్లు పాదయాత్ర సాగనుంది. నాగిరెడ్డిపల్లిలో యాత్రను ఉద్దేశించి సీఎం రేవంత్ మాట్లాడనున్నారు. సీఎం పాదయాత్రకు మూసీ బాధిత రైతులు భారీగా తరలివచ్చారు.మూసీ కాలుష్యంపై రైతులు, మత్స్యకారులతో సీఎం మాట్లాడారు. కాలుష్యం కారణంగా వాళ్లకు కలుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు గురించి వాళ్లకు వివరించారు. నాగిరెడ్డిపల్లి బహిరంగ సభలో మూసీ కాలుష్యం, ప్రభుత్వం చేపడుతున్న మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తారు.

## ఈ మూసీని ప్రక్షాళన చేయకపోతే నా జన్మ దండగ: సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీని ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని రేవంత్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. మూసీ నది విషంగా మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మూసీ నల్గొండ ప్రాంతానికి ఒకనాడు వరం అని, ప్రస్తుతం నల్గొండను ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ పీడిస్తోందని చెప్పారు. ఈ ప్రాంతంలో గౌడన్నలు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని, మూసీ నదిఒడ్డున పెంచే గొర్రె మాంసాన్ని కొనే పరిస్థితి లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు. ఇక్కడ గేదె, ఆవు పాలను కొనే పరిస్థితి లేదని తెలిపారు. బాధిత రైతుల బాధలు స్వయంగా తెలుసుకున్నానని, మూసీ కింద కూరగాయ రైతులు వ్యవసాయం బంద్ చేసుకున్నారని సీఎం చెప్పారు. ఇక్కడ నుంచి ప్రతి కులవృత్తి వలస వెళ్లిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

బీఆర్ఎస్ కు దోచుకోవడమే తప్ప మేలు చేయడం తెలియదని గత పాలకుల నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ నది హైదరాబాద్ కు అణుబాంబు కంటే ప్రమాదం అని రేవంత్ రెడ్డి చెప్పారు. మన నగరాన్ని విధ్వంసం చేస్తుంటే రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మూసీ నది వరంగా మారాల్సింది శాపంగా మారితే బాగుచేయొద్దా అని సీఎం నిలదీశారు.

## రేవంత్ రెడ్డికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నానని చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. గౌరవనీయులైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు... మీకు దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని, తెలంగాణను మరింత సుభిక్షంగా నడిపించే శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. దేవుడు మీకు ఆనందం, ఆరోగ్యం, విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నానంటూ బీజేపీ నేత ఖుష్బూ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. ఇదిలా ఉండగా, ఈరోజు మూసీ పునరుద్ధరణ కోసం పాదయాత్ర చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో ఆలయానికి వచ్చిన ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి వేదాశీర్వాదం, తీర్థప్రసాదాలు అందించారు.

# సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సైబర్ మోసం.. కేటుగాళ్ల కొత్త ఎత్తుగడ

**మొబైల్ కు ఇలాంటి లింక్ వస్తే క్లిక్ చేయొద్దంటున్న పోలీసులు**

**సర్వే పేరుతో ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పొద్దని హెచ్చరిక**

**అధికారులే నేరుగా ఇంటికి వచ్చి సర్వే చేస్తారని వెల్లడి**





**హైదరాబాద్ పెన్ పవర్:** సరికొత్త సైబర్ ఫ్రాడ్ కు కేటుగాళ్లు తెరలేపారని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేను తమకు అనుకూలంగా మార్చుకున్నారని, ఈ సర్వే పేరుతో లింక్ లు పంపించి బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్నారని హెచ్చరించారు. కుటుంబ సర్వే పేరుతో మొబైల్ ఫోన్ కు ఎలాంటి లింక్ వచ్చినా ఓపెన్ చేయొద్దని సూచించారు. ఒకవేళ ఈ లింక్స్ నిజమే అనుకుని క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ము మొత్తం కాజేస్తారని చెప్పారు. దీంతో పాటు కుటుంబ సర్వే పేరుతో ఎలాంటి ఫోన్ కాల్ వచ్చినా స్పందించవద్దని సైబర్ పోలీసులు హెచ్చరించారు. సర్వే కోసం కాల్ చేశామని చెప్పి ఓటీపీ అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పొద్దన్నారు. ఈ నెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే కోసం అధికారులు, ప్రభుత్వ సిబ్బంది నేరుగా మీ ఇంటికే వస్తారని, వివరాలు నమోదు చేసుకుని వెళతారని సైబర్ పోలీసులు స్పష్టత నిచ్చారు.

ఫోన్ ద్వారా, ఆన్ లైన్ లింక్ ల ద్వారా సర్వే చేయడంలేదని వివరించారు. ఈ సర్వే పేరుతో ఏదైనా లింక్ లు కానీ ఫోన్ కాల్ కానీ వస్తే స్పందించవద్దని సూచించారు. సైబర్ కేటుగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ముందుగానే ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# ఈ బంగారం ధర ఏంటో.. హైదరాబాద్‌లో మళ్లీ భారీగా పెరిగింది..!



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధర భారీగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర ఇవాళ(నవంబర్ 8, 2024) మళ్లీ పెరిగింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై 850 రూపాయలు పెరిగి 72,850 రూపాయలకు చేరింది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం (నవంబర్ 8, 2024) 910 రూపాయలు పెరగడంతో 79,470 రూపాయలు పలికింది. నవంబర్ 1వ తేదీతో.. అంటే ఈ నెలారంభంతో పోల్చితే నవంబర్ 8వ తేదీన బంగారం ధర కాస్త తగ్గుముఖం పట్టిందనే చెప్పాలి. నవంబర్ 1న 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 73,850 రూపాయలు ఉండగా.. ఇవాళ 72,850 రూపాయలు ఉంది. అంటే.. నవంబర్ 1తో పోల్చితే ఈ వారం రోజుల్లో బంగారం ధర 1000 రూపాయలు తగ్గింది. 24 క్యారెట్ల బంగారం కూడా అదే బాటలో ఉంది. నవంబర్ 1న 24 క్యారెట్ల బంగారం ధర 80,560 రూపాయలు పలికి మధ్యతరగతి జనానికి అందనంత దూరంలో కనిపించింది. నవంబర్ 8న ఇదే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 79,470 రూపాయల వద్ద నిలిచింది. ఈ వారం రోజుల్లో 24 క్యారెట్ల బంగారం ధర 1,090 రూపాయలు తగ్గిందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదంతా హైదరాబాద్ మార్కెట్లో ఉన్న బంగారం ధరల గురించి అనాలసిస్. ఓవరాల్‌గా చూసుకుంటే ఈ 8 ఎనిమిది రోజుల్లో బంగారం ధర 1.35 శాతం తగ్గింది. ఆగస్ట్ 2024 నుంచి బంగారం ధరలు అసలు నేలచూపులు చూసిందే లేదు. ఆగస్ట్‌లో 3.80 శాతం, సెప్టెంబర్‌లో ఏకంగా 5.75 శాతం, అక్టోబర్‌లో కూడా 5.74 శాతం బంగారం ధరలు పెరిగాయి. అక్టోబర్ లో అయితే ఒకానొక దశలో బంగారం ధర బులియన్ మార్కెట్ చరిత్రలోనే తొలిసారి 81 వేల మార్క్‌ను రీచ్ అయింది. ఇక వెండి ధరలు కూడా బంగారం ధరలను మించి పెరుగుతున్నాయి. నవంబర్ 8న కిలో వెండి ధర రూ. 1,03,000 పలికింది. నవంబర్ 7న కిలో వెండి ధర రూ. 1,02,000 ఉండగా, నవంబర్ 8కి వెయ్యి రూపాయలు పెరిగి రూ. 1,03,000కు చేరింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వెండి ధరలు కూడా అమాంతం పెరిగాయి.

సెప్టెంబర్ 1న కిలో వెండి ధర రూ. 92,000 ఉండగా, సెప్టెంబర్ 30న 1,01,000కి ఎగబాకింది. సెప్టెంబర్ నెలలో వెండి ధర 9.78 శాతం పెరిగింది. అక్టోబర్ లో కూడా వెండి ధర 'తగ్గేదేలే' అనే రీతిలో పెరుగుతూ పోయింది. అక్టోబర్ 1న 1,01,000 రూపాయలు ఉన్న కేజీ వెండి ధర అక్టోబర్ 31న 1,09,000కి చేరి మార్కెట్ నిపుణులనే విస్తుపోయేలా చేసింది. అక్టోబర్ నెలలో కూడా వెండి ధరలో 7.92 శాతం పెరుగుదల కనిపించింది.

# కార్తీక మాసం: ఉత్తాన ఏకాదశి ఎప్పుడు.. ఆరోజు ఏంచేయాలి..



**హైదరాబాద్ పెన్ పవర్:**హిందువులకు కార్తీకమాసం ఎంతో ముఖ్యమైనది. ఈ నెలఅంతా ముఖ్యమైన రోజులైనా.... ఏకాదశి.. సోమవారాలు.. పౌర్ణమి రోజులు విశేషంగా చెబుతారు పండితులు. కార్తీక మాసం శు క్లపక్షంలో వచ్చే ఏకాదశిని ఉత్తాన ఏకాదశి.. .. ప్రబోధిని ఏకాదశి అంటారు. పండితులు తెలిపిన వివరాల ప్రకారం (నవంబర్ 12) ఈ ఏడాది అనగా క్రోధినామ సంవత్సరంలో శ్రీ మహా విష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొంటారని పురాణాల ద్వారా తెలుస్తుంది. కార్తీక మాసం శు క్ల ఏకాదశి తిథి రోజున (నవంబర్ 12) ఉపవాసం చేయడం శుభప్రదమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. ఆ రోజున శ్రీ మహా విష్ణువును పూజించడం, ఉపవాసం ఉండడం వల్ల సర్వపాపాలు నశిస్తాయి. ఈ రోజున ఉపవాస దీక్ష పాటిస్తే వెయ్యి అశ్వమేధ యాగాలు.. వంద రాజసూయ యాగాలు చేసిన ఫలితాలు లభిస్తాయని పండితులు చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆ రోజు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు. శ్రీ మహా విష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొనడంతో శుభకార్యాలు మొదలవుతాయి, కార్తీక శుద్ధ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువును మేల్కొలిపేందుకు విష్ణులోకానికి.. బ్రహ్మాది దేవతలతో పాటు.. మునులు.. మహర్షులు వెళతారు. భజనలు చేసుకుంటూ.. నాట్యం చేస్తూ.. మృదంగం వాయిద్యాలతో.. కీర్తనలు పాడుతూ స్వామిని మేల్కొలుపుతారు. ఆ తరువాత పరమేశ్వరుడు ... విష్ణుమూర్తిని అర్చించి.. హారతి ఇవ్వగా.. బ్రహ్మ వేదాలు పఠించారు. అప్పటి నుంచే పూజా కార్యక్రమాల్లో హారతి ఇచ్చే కార్యక్రమం మొదలైందని పురాణాలు చెబుతున్నాయి. ఉత్థాన ఏకాదశి రోజున ( నవంబర్ 12) ఉపవాసం చేయడం వలన సుఖశాంతులు లభిస్తాయని నమ్ముతారు. మర్నాడు అంటే ద్వాదశి రోజున దేవాలయాల్లో తులసి వివాహాన్ని జరిపిస్తారు. ఉత్థాన ఏకాదశి రోజున చేసే దానధర్మాలకు కూడా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున దానధర్మాలు, పుణ్యకార్యాలు చేసేవారి ఇంట్లో ధన, ధాన్యాలకు లోటుండదని, సుఖ సంతోషాలకు, ఐశ్వర్యానికి లోటుండదని పండితులు చెబుతున్నారు.

కార్తీక ఏకాదశి రోజున ఉపవాసం ఉండి విష్ణు మూర్తిని ఆరాధించడం వల్ల కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని చాలా మంది నమ్ముతారు. మహాభారత యుద్ధంలో భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజునే ( కార్తీక శుద్ధ ఏకాదశి ) రోజునే అస్త్రాలను వదిలి అంపశయ్యపై శయనించాడు. ఆ పవిత్రమైన రోజున( నవంబర్ 12) బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకుని, విష్ణువును స్మరించుకుంటూ శ్రీ హరి విగ్రహంలేదా ఫొటో ముందు శంఖం, గంటలు ఊపుతూ విష్ణువు ఎదుట ఆవు నెయ్యితో దీపాలను వెలిగించాలి. ద్వాదశి రోజున పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఉపవాసం విరమించాలి

# రేవంత్ రెడ్డిని ఫొటో తీస్తూ మూసీలోకి జారిపడిన ఫొటోగ్రాఫర్...

**యాత్రకు ముందు సంగెం వద్ద మూసీ వద్దకు వెళ్లిన సీఎం**

**మూసీ వద్దకు వెళ్లి ఫొటో తీసేందుకు ప్రయత్నించిన ఫొటోగ్రాఫర్**

**పైకి లేవడానికి ఫొటోగ్రాఫర్‌కు సాయం చేసిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫొటో తీస్తూ ఓ ఫొటోగ్రాఫర్ కాలుజారి మూసీ నదిలో పడిపోయాడు. మూసీ పునరుద్ధరణ యాత్ర ప్రారంభించడానికి ముందు సీఎం రేవంత్ రెడ్డి సంగెం శివయ్యకు పూజలు చేశారు. ఆ తర్వాత మూసీ నది వద్దకు వెళ్లి ఓ బాటిల్‌లో నీటిని తీసుకున్నారు.ఈ సమయంలో ఓ ఫొటో జర్నలిస్టు కాస్త ముందుకు వచ్చి సీఎంను ఫొటో తీసేందుకు ప్రయత్నించాడు. కానీ కాలు జారి మూసీ నదిలో పడిపోయాడు. ఆ పక్కనున్న వారు అతనిని పట్టుకున్నారు. సీఎం సెక్యూరిటీలోని ఓ పోలీస్ అధికారి కూడా ఆయనకు సాయం చేశారు.


కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద ప్రారంభమైన యాత్రకు రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ యాత్ర భీమలింగం వరకు కొనసాగింది. సీఎంతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువును ఖాళీ చేయనున్న అధికారులు



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రకాళి చెరువు లో పూడిక తీసి చెరువును ఖాళీ చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. హనుమకొండ కాపు వాడ మత్తడి ద్వారా ప్రతిరోజు 300 నుండి 500 క్యూసిక్కుల నీళ్లను ఇరిగేషన్ అధికారులు దిగువకు వదలనున్నారు. కాపు వాడ మత్తడి నుంచి అలంకార్ పెద్ద మోరీ,కాకతీయ కాలనీ, పెద్దమ్మగడ్డ, మీదుగా నాగారం చెరువులోకి నీళ్లను వదలనున్నారు. ఈ నేపథ్యంలో 15 నుండి 20 రోజుల్లో భద్రకాళి చెరువును ఖాళీ చేయనున్నారు. పూడిక తీసిన అనంతరం నీళ్లు నింపడానికి కాకతీయ కాలువ ద్వారా ప్రణాళిక సిద్ధం చేసారు. ప్రస్తుత భద్రకాళి చెరువులో 140-150 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీరు నిలువ వుంది.అయితే, పూడికతీత పనులను స్థానిక మత్స్యకారులు అడ్డుకున్నారు. తమకు ఉపాధి చూపించాకే చెరువులోని నీటిని తీయాలని ఆందోళనకు దిగారు.

# బాస్ లీవ్ ఇవ్వలేదని.. వీడియో కాల్‌లో పెళ్లి : ఎక్కడో తెలిస్తే షాక్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ రోజుల్లో టెక్నాలజీతో కాందంటూ ఏదీ లేదని నిరూపించబడింది. హిమాచల్ ప్రదేశ్‌లో వింత సంఘటన చోటుచేసుకుంది. సిమ్లాకు చెందిన వ్యక్తి ఉద్యోగరీత్య టర్కీలో పని చేస్తున్నాడు. ఓ అమ్మాయితో అతనికి పెళ్లి నిశ్చయమైంది. పెళ్లి చేసుకోవడానికి సెలవు కోసం అతని బాస్ కు లీవ్ అప్లై చేసుకున్నాడు. కంపెనీ లీవ్ ఇవ్వడం కుదరదని చెప్పడంతో అతను వీడియో కాల్లో నికా చేసుకున్నాడు.హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ జంట ఆన్‌లైన్ వీడియో కాల్ సాక్షిగా ఒక్కటైయ్యారు. పెళ్లి కూతురు మండిలో.. పెళ్లి కొడుకు టర్కీలో ఉండి వీడియో కాల్ లో పెళ్లి తంతు పూర్తి చేశారు. బిలాస్‌పూర్ చెందిన అద్నాన్ ముహమ్మద్ టర్కీలో వర్క్ చేస్తున్నాడు. ఇండియాకి వచ్చి వివాహ చేసుకునేందుకు ముహమ్మద్ లీవ్ కోరగా.. కంపెనీ సెలవు ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో అతను వర్చువల్‌గా ముస్లిం మత సంప్రదాయ ప్రకారం వీడియోకాల్ లో పెళ్లి చేసుకున్నాడు. అతను అంత త్వరగా పెళ్లి చేసుకో అనారోగ్యంతో ఉన్న పెళ్లి కూతురు తాత మంచాన పడ్డడాడు. ఆమె పెళ్లి చూడాలని పట్టుపట్టడంతో త్వరగా ఈ పెళ్లి చేశారు. ఇరు కుటుంబీకులు ఆన్ లైన్ నికాకు అంగీకరించారు. బిలాస్‌పూర్ నుంచి నవంబర్ 3న ఆదివారం మండికి చేరుకున్నారు. మండీలో నవంబర్ 4న (సోమవారం) వీడియో కాలంలో వారి వివాహం జరిగింది.

ఖాజీ వారితో కలిసి ఖుబూల్ హై అని మూడుసార్లు అనిపించారు. 2023 జూలైలో సిమ్లాలోని కోట్‌ఘర్‌కు చెందిన మరో వ్యక్తి కూడా ఇలానే ఆన్ లైన్ లో పెళ్లి చేసుకున్నాడు. ఆశిష్ సింఘా, శివాని ఠాకూర్ లు కులులోని భుంతర్‌కు చెందిన కొండచరియలు విరిగిపడటంతో టైంకు వారి పెళ్లింటికి చేరుకోలేక పోయారు. దీంతో వీడియో-కాన్ఫరెన్స్ లో పెళ్లి చేశారు. వీరి పెళ్లి విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో మురికి తాగునీరు

**హైదరాబాద్ పెన్ పవర్:** మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులో కప్పలు, బల్లులు, బొద్దింకలు, కీటకాలు చనిపోయిన తాగునీటిని తాగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

మల్దకల్ మండలంలోని అడవి రావుల చెరువు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన తాగునీటి ట్యాంకులో గత కొంతకాలంగా చనిపోయిన బల్లులు, కప్పలు,బొద్దింకలు, కీటకాలు చనిపోయిన తాగునీటిని విద్యార్థులు నిత్యం తాగుతున్నా పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం చూసి చూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు భోజనం సమయం మరియు భోజనం తర్వాత నిత్యం తాగునీరు త్రాగడం ద్వారా విద్యార్థులకు అస్వస్థతకు గురై ఏదైనా జరగరాని అపాయం జరిగితే దానికి బాధ్యత ఎవరిదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భీమలింగాన్ని ఆలింగనం చేసుకున్న సీఎం రేవంత్.. సరిగ్గా అప్పుడు ఏమైందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** 'మూసీ పునరుజ్జీవ పాదయాత్ర'లో ఆసక్తికర దృశ్యం కనిపించింది. మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగానికి సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భీమలింగాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుండెలకు హత్తుకున్నారు. సంగమ స్థలిగా ఈ సంగెం భీమలింగం ఉన్న ప్రాంతానికి పేరుంది. ఇంద్రసాగర్, చిన్నేరు వాగు, మూసీ నది.. ఈ మూడూ వలిగొండ మండలంలోని సంగెం వద్ద కలుస్తున్నాయి. ఈ ప్రదేశంలోనే ప్రాశస్త్యం కలిగిన భీమలింగం ఉంది. రాచకొండ సంస్థానాన్ని పాలించిన సింగభూపాలుడు ఈ మూసీ నదికి మధ్యలో ఈ భారీ శివలింగాన్ని ప్రతిష్టించారని భక్తులు చెబుతున్నారు.ఇతర శైవ క్షేత్రాల్లోని శివలింగాలకు, భీమలింగానికి ఒక తేడా ఉంది. భీమలింగాన్ని దర్శించుకున్న భక్తులు ఈ శివలింగాన్ని తప్పనిసరిగా ఆలింగనం చేసుకుని మొక్కులు తీర్చుకుంటారు. కార్తీక మాసంలో భీమలింగం వద్దకు భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేస్తుంటారు.ఈ భీమలింగాన్ని ఆలింగనం చేసుకున్నప్పుడు రెండు చేతులు అందినట్లయితే అదే రోజు చనిపోయి మోక్షం పొంది స్వర్గానికి వెళతారని భక్తులు నమ్ముతుంటారు. భీముడంతటి వ్యక్తి కూడా ఈ శివలింగాన్ని హత్తుకుని రెండు చేతులు కలపలేకపోయారని స్థల పురాణం చెబుతుంది.

## శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:**మండపేటనుంచి హైదరాబాద్ వస్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ జరిగింది. మహిళ బ్యాగ్ లో 15లక్షల విలువగల బంగారు ఆభరణాలను దొంగలు అపహరించారు. బ్యాగ్ లో బంగారం కనిపించకపోవడంతో రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద బస్సును డ్రైవర్ నిలిపివేసాడు. బాధిత మహిళ ఫిర్యాదు తో బస్సును అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసు స్టేషన్ కు తరలించారు. ఉదయం 6 గంటల నుండి పోలీసు స్టేషన్ లో 40 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# మతిస్థిమితం లేని యువతిని ఆదుకున్న తాడేపల్లి పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** కొద్దిరోజులుగా మతిస్థిమితం లేక రోడ్లపై నగ్నంగా తిరుగుతున్న ఓ యువతికి పోలీసులు వస్త్రాలు తొడిగి సపర్యలు చేసారు. తరువాత అనంతరం సీఐ కళ్యాణ్ రాజు ఆదేశాల మేరకు యువతిని స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులకు అప్పగించారు. ప్రజలకు రక్షణ కల్పించడమే కాదు అపన్నహస్తం అందించడంలోను ముందుఉంటామని తాడేపల్లి పోలీసులు నిరూపించారు.

సాటి మహిళ కు మానవత్వంతో సేవలు అందించిన మహిళా కానిస్టేబుల్స్ లలిత కుమారి, రమా కుమారి, ఎ.ఎస్సై శాంత కుమార్ లను సీఐ కళ్యాణ్ రాజు అభినందించారు.

# సీఎం కోసం తెప్పించిన సమోసాలు ఎవరు తిన్నారు?... డీఎస్పీతో విచారణ

**హిమాచల్ ప్రదేశ్‌లో ఆసక్తికర ఘటన**

**సీఎం సుఖ్విందర్ సింగ్‌కు అందాల్సిన అల్పాహారంగా తినేసిన ఆయన సిబ్బంది**

**సమన్వయం లోపం కారణంగా సీఎంకు చేరని సమోసాలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో సమోసాలు హాట్ టాపిక్‌గా మారాయి. అక్టోబర్ 21న సైబర్ వింగ్ స్టేషన్ ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం కోసం ప్రత్యేకంగా తెప్పించిన సమోసాలు ఆయనకు చేరకుండానే అయిపోయాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది. దీనిపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఐదుగురు పోలీసులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా సీఎంకు అందించడానికి ప్రత్యేక బాక్సుల్లో సమోసాలు, కేక్‌లు తెప్పించారు. అయితే వీటిని సీఎం కోసం తెప్పించినట్లు ఒక ఎస్ఐకి మాత్రమే తెలుసు. ఆయన ఒక మహిళా ఇన్‌స్పెక్టర్‌కు వీటిని అందించారు. అయితే సీనియర్ అధికారులు ఎవరూ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో బాక్సులను ఆమె సీఎం సిబ్బందికి, మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఎంటీ) విభాగం సిబ్బందికి అల్పాహారంగా అందించారని దర్యాప్తులో తేలింది.సమన్వయం లోపం కారణంగా సీఎంకు సమోసాలు చేరలేదన్న విషయం బయటపడింది. ఈ వ్యవహారంపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేపట్టారు. ఈ బాక్సులను పర్యవేక్షించిన మహిళా ఇన్‌స్పెక్టర్ పైఅధికారుల నుంచి ఎలాంటి క్లియరెన్స్ లేకుండానే మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి పంపించారని, వాటిని సీఎం సిబ్బందికి వడ్డించారని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు.ఇది ప్రభుత్వ వ్యతిరేక చర్య అని సీఐడీ విడుదల చేసిన నివేదికలో ఒక అధికారి పేర్కొన్నారు. వీవీఐపీ గౌరవానికి వ్యతిరేకంగా జరిగిన నేరమని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నవారు వారి సొంత ఎజెండా ప్రకారం వ్యవహరించినట్టు కనిపించిందని సీఐడీ నివేదిక పేర్కొంది.

# శివయ్య సాక్షిగా చెబుతున్నాను... మూసీ ప్రాజెక్టును పూర్తి చేస్తా: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**సంగెం శివయ్య సాక్షిగా చెబుతున్నానని... మూసీ నది ప్రాజెక్టును తప్పకుండా పూర్తి చేసి తీరుతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంగెం శివయ్యను దర్శించుకొని తాను సంకల్పం తీసుకున్నాన్నన్నారు. ఈరోజు మూసీ పునరుజ్జీవ యాత్ర సందర్భంగా సీఎం సంగెం నుంచి నాగిరెడ్డిపల్లి వరకు యాత్ర నిర్వహించారు. ధర్మారెడ్డి కాలువ వెంట 2.5 కిలోమీటర్ల యాత్ర చేశారు. సంగెంలో శివుడికి పూజలు చేసి... ఆ తర్వాత పాదయాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో గ్రామస్థులు చెప్పిన సమస్యలను విన్నారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రాంతంలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఇక్కడ పాలు, కూరగాయలు... ఇలా అన్నీ కలుషితమయ్యాయన్నారు. మూసీ నీటితో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఒకప్పుడు మూసీ నది జీవనదిగా ఉండేదని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో ఓవైపు ఫ్లోరైడ్, మరోవైపు కలుషిత మూసీ ఆందోళన కలిగిస్తోందన్నారు. ఉమ్మడి



నల్గొండ ప్రజలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. మూసీ వల్ల హైదరాబాద్ పరిస్థితి అణుబాంబు పడిన ప్రాంతం కంటే దారుణంగా మారిందన్నారు. ఈ అణుబాంబు ఆటంబాంబుగా మారకముందే మనం జాగ్రత్తపడాల్సి ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్లు దోపిడీ చేసినవారు ఇప్పుడు తనను మూసీ ప్రాజెక్టుతో దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించడం విడ్డూరమన్నారు. తానేమీ డబ్బు కోసం చూడటం లేదన్నారు.

**నకిలీ బీజేపీ నేతలు అంటూ ఆగ్రహం**

ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేసి గంగానదిని ప్రక్షాళన చేశారని గుర్తు చేశారు. గుజరాత్‌లో సబర్మతిని కూడా మోదీ బాగు చేశారన్నారు. కానీ నకిలీ బీజేపీ నేతలు మాత్రం తనను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ సబర్మతిని బాగు చేసినట్లుగా నేను తెలంగాణ బిడ్డగా మూసీ నదిని ప్రక్షాళన చేయవద్దా? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేయకుంటే ఇక తన జీవితం ఎందుకన్నారు. ఈరోజు నా జన్మదినం కాదని... తన జన్మధన్యమైన రోజు అని అన్నారు.

# విచారణకు రావాల్సిందే: వేణుస్వామికి రెండోసారి నోటీసులు

హైదరాబాద్ పెన్ పవర్:ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామికి తెలంగాణ మహిళా కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. కోర్ట్ ఆదేశాల మేరకు రెండో నోటీస్ జారీ చేసిన మహిళా కమిషన్.. 2024, నవంబర్ 14వ తేదీన కమిషన్ ముందు విచారణకు హాజరవ్వాలని ఆదేశించింది. కాగా, సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల జాతకాలు చెబుతూ జ్యోతిష్యుడు వేణుస్వామి ఫేమస్ అయ్యారు. ఈ క్రమంలోనే త్వరలో వివాహబంధంతో ఒక్కటి కాబోతున్న యాక్టర్స్ నాగ చైతన్య, శోభిత దూళిపాళ్ల వైవాహిక జీవితం తొందరలోనే పెటాకులు అవుతుందంటూ వేణు స్వామి చెప్పిన జ్యోతిషం తీవ్ర వివాదస్పదమైంది. పెళ్లి కూడా కాకుండానే అప్పుడే విడాకులు తీసుకుంటారంటూ వేణు స్వామి చేసిన వ్యాఖ్యలపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నాగచైతన్య, శోభిత వైవాహిక జీవితంపై వేణు స్వామి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ కు పలువురు మహిళ జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు.




మహిళా జర్నలిస్టుల ఫిర్యాదు మేరకు వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. మహిళా కమిషన్ నోటీసులను సవాల్ చేస్తూ వేణుస్వామి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. నోటీసులపై స్టే విధించాలని కోరగా.. వేణుస్వామి అభ్యర్థనకు ఒకే చెప్పిన న్యాయస్థానం.. మహిళా కమిషన్ నోటీసులపై స్టే విధించింది. తాజాగా వేణుస్వామికి ఇచ్చిన స్టేను ఎత్తివేసిన హైకోర్టు.. అతడిపై వారం రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో వేణుస్వామికి రెండో మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసి.. ఈ నెల 14న విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# భక్తి శ్రద్ధలతో ఛట్ పూజలు

హైదరాబాద్ పెన్ పవర్:కొమురం భీమ్: కాగజ్నగర్ పట్టణంలో ఉత్తర భారతీయులు ప్రతీ సంవత్సరం ఛట్ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బీహార్ ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్ భక్తులు ఈ పండగ ఘనంగా నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ఈ ఛట్ పూజలు జరుగుతాయి. కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడామైదానంలో ఇవి ఘనంగా ప్రారంభమయ్యాయి. కొలను వద్ద దీపాలు వెలిగించి నైవేద్యంగా పండ్లు సమర్పించారు. సూర్యాస్తమయం అయ్యే వరకు ఎలాంటి ఆహారం, పానీయాలు తీసుకోకుండా ఉపవాసంతో పూజలు నిర్వహిస్తారు. ఇంటిల్లిపాదితోపాటు లోక కల్యాణం కోసం ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని మహిళలు పేర్కొన్నారు. ఈ పూజ నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగుతుంది. మొదటి రోజు నహాయ్ ఖాయ్, రెండోరోజు ఖర్నా, మూడవ రోజును పెహలా ఆర్ఘ్, నాలుగవరోజు పార్నాగా పేర్కొంటారు. ఛట్ పూజ చేసేవారు అత్యంత నిష్ఠగా నహాయాయ్ ఆచరిస్తారు. ఎక్కువగా మహిళలే ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

సకల సృష్టికి ఆధారమైన సూర్యభగవానున్ని ఈ పండుగ సందర్భంగా కొలుస్తారు. మోకాలి లోతు వరకు నీటిలో నిలబడి సూర్యదేవునికి అర్ఘ్యప్రసాదాలను సమర్పించడం ఈ పూజ ప్రత్యేకత. వెదురు గంప లేదా చాటలో పళ్లను ఉంచి అస్తమించే సూర్యునికి, ఉదయించే సూర్యునికి ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ పూజలో ప్రధాన భాగం నదీతీరాన జరుగుతుంది కాబట్టి ఈ పూజ నదుల శు ద్ధీకరణలపై కూడా దృష్టిసారించేలా చేస్తుంది. పండుగ సమయంలో ప్రసాదంగా సమర్పించే బెల్లం, చెరకు, కొబ్బరికాయ, అరటిపళ్ళు, పసుపు, అల్లం ఆరోగ్యానికి కూడా మేలుచేస్తుందంటారు వైద్య నిపుణులు..

## జూబ్లీ-షామీర్ పేట్ పై ఓవర్ ను వెంటనే నిర్మించాలి

హైదరాబాద్ పెన్ పవర్: కంటోన్మెంట్ బోర్డ్ మీటింగ్ తరువాత మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీ బస్ స్టేషన్ నుంచి షామీర్పేట్ వరకు నిర్మించేటువంటి ఫ్లైఓవర్ వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం కానీ దాని పేరు మీద 60 మీటర్ల వెడల్పుతో అక్కడున్న షాపులు, ఇల్లు స్థలాలు పోగొట్టుకున్న వారి గురించి ఆలోచించడం లేదు. ఆ బాధితులకు వెంటనే కంపెన్సేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. అర్బన్ ఏరియాలో రోడ్లు నిర్మాణం జరుగుతున్నప్పుడు రైల్వే లైన్ దగ్గర, జంక్షన్ రోడ్ల దగ్గర బాగా డిస్టబెన్స్ అవుతుంది రేపటి రోజున మెట్రో రైలు కూడా నిర్మాణం అయ్యే ఆస్కారం ఉంది కాబట్టి ఆధునిక పద్ధతిలో నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల 330 కోట్ల విలువయే కంటోన్మెంట్ భూమి తీసుకుంటున్నారు కాబట్టి దానికి కంపెన్సేషన్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతుంది కాబట్టి ఆ డబ్బును కేంద్రంలో జమ చేయకుండా మేము మాట్లాడతాం ఆ డబ్బును కంటోన్మెంట్ లోనే జమ చేస్తే ఇక్కడ అభివృద్ధి చేస్తామని కోరడం జరిగింది. మిలిటరీ ఏరియాలో ఎక్కడైతే దేవాలయాలు ఉన్నాయో వాటికి వెళ్లడానికి పదేపదే ఇబ్బంది పెడుతున్నారు అట్లాంటి ఇబ్బందులు పెట్టవద్దని కోరానని అన్నారు.

## మావోయిస్టుల డంపు స్వాధీనం

హైదరాబాద్ పెన్ పవర్: విశ్వసనీయ సమాచారం మేరకు ములుగు పోలీసులు మావోయిస్టుల డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. తాడ్వాయి మండల పరిధిలో గల బంధాల రిజర్వు అటవీ ప్రాంతంలోని వోద్దుగూడెం గ్రామ సమీపంలో వెట్టే వాగు వద్ద మావోయిస్టు ఆయుధాల డంప్ ఉందన్న విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 11:00 గంటలకు ములుగు జిల్లా పోలీసు లు, బాంబు డిస్పోజల్ టీం బృందాలు అనుమానస్పద ప్రాంతానికి చేరుకొని సోదాలు నిర్వహించాయి. గా ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టులు అమర్చిన ఆయుధాల డంప్ ను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు.

## అమీన్ పూర్ లో రేవంత్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ పెన్ పవర్:సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అష్టైశ్వర్యాలు ప్రసాదించి భగవంతుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు సీఎం రేవంత్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేషిదర్ రెడ్డి,బీరంగుడా ఆలయ చైర్మన్ సుధాకర్,రమేష్,సురేష్,మల్లేష్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3 డీ విధానంలో పాఠ్యపుస్తకాలు

హైదరాబాద్ పెన్ పవర్:ఎడ్టెక్ సంస్థ లీడ్ గ్రూప్.. టెక్బుక్ పేరుతో ఇంటరాక్టివ్ లెర్నింగ్ టూల్సు తీసుకువచ్చింది. సాంప్రదాయ పాఠ్యపుస్తకాలను పూర్తిగా ఇంటలిజెంట్ పుస్తక రూపంలో టెక్బుక్ ద్వారా అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా తెలిపారు. మూడు కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలు.. అగ్మెంటెడ్ రియాల్టీ, పర్సనలైజ్డ్ రీడింగ్ ఫ్లూయెన్సీ, పర్సనలైజ్డ్ ప్రాక్టీస్ పేరుతో దీన్ని రూపొందించినట్లు ఆయన చెప్పారు. 3డీ విధానంలో విద్యార్థులు సులభంగా పాఠాలను అర్థం చేసుకోవచ్చన్నారు. యాప్ ద్వారా పాఠాన్ని స్కాన్ చేయటం ద్వారా విద్యార్థులు పాఠాలను అభ్యసించవచ్చని పేర్కొన్నారు. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఈ టెక్బుక్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వందకు పైగా పాఠశాలల్లో టెక్బుక్ టూల్సు ఈ ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు సుమీత్ చెప్పారు.

# డ్రగ్ పెడ్లర్ అరెస్టు

హైదరాబాద్ పెన్ పవర్: పేట్ బాషీరాబాద్ పియస్ పరిధిలోని కొంపల్లిలో ఎస్ఓటి,పేట్ బాషీరాబాద్ పోలీసుల సంయుక్త తనిఖీలు చేసారు. మహారాష్ట్ర,గోవా నుండి 20గ్రాముల ఎండిఎంయే డ్రగ్ తీసుకొచ్చి కొంపల్లిలో అమ్ముతుండగా అసిఫ్ (30) అనే నిందితున్ని అరెస్ట్ చేసారు. ఎండిఎంయే ను కొనుగోలు చేసిన ముగ్గురు తరుణ్ వ్యాస్ (27), ముజమిల్ ఇక్బాల్ (26), పల్లా సుశాంక్ రెడ్డి(27) లను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ చేసారు. నిందితుడు అసిఫ్ నుండి 20గ్రాముల డ్రగ్ తో పాటు 4మొబైల్స్ సీజ్ చేసి ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. సీజ్ చేసిన డ్రగ్ విలువ 4.40 లక్షల ఉంటుందని అంచనా వేస్తున్నారు...

## మూసి ప్రక్షాళన ఈరోజు ఆరంభించిన కార్యక్రమం కాదు ...

హైదరాబాద్ పెన్ పవర్:మూసి ప్రక్షాళన అనేది ఈరోజు ఆరంభించిన కార్యక్రమం కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శు క్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నిర్వహించిన రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ... గత ప్రభుత్వాలు కూడా మూసి ప్రక్షాళనచేయాలని అనుకున్నా చేయలేకపోయాయని అన్నారు. ఈ అంశం ఏళ్లుగా మధ్యలోనే నిలిచిపోగా సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా ఎంచుకుందని తెలిపారు. ఇప్పటికే ఎస్టీపీలు( సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్) ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రక్షాళన ద్వారా మూసిలో కలుస్తున్న మురుగునీరు నుండి హానికర కెమికల్ సబ్ స్టాన్సెస్ తొలగించి ఆ నీటిని శుద్ధి చేసి సాగునీటి అవసరాలకు మళ్లించాలని ఆలోచనలో ఉందన్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు సైతం మూసి ప్రక్షాళన వ్యతిరేకించ డం లేదని నిర్వాసితులకు పునరావాసం విషయంలో మాట్లాడుతున్నా రని అన్నారు.గత ప్రభుత్వాలు చేయలేనిది కాంగ్రెస్ చేస్తుందనే భావనలో ప్రతిపక్షాలు ఉన్నాయని అందుకే ప్రజలను గందరగోళా నికి గురి చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు.

## గాంధీ భవన్లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:**గాంధీ భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకు రేవంత్ ఫోటోలను మాస్క్ లాగా పెట్టుకుని కేక్ కట్ చేసిన విద్యార్థులు . సంబరాలు చేసుకున్నారు.

## సరస్వతి పవర్ కంపేని షేర్ల పై జగన్ కేసు

### వచ్చె నెల 13 కు వాయిదా

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదారాబాద్ లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్లో జగన్ కేసు విచారణ జరిగింది. విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరారు. దాంతో ఎన్సీఎల్టీ కేసు విచారణను వచ్చే నెల 13వ తేదీకి వాయిదా వేసింది. సరస్వతి పవర్ కంపెనీలో షేర్ల బదిలీకి సంబంధించి ఎన్సీఎల్టీలో జగన్ పిటిషన్ దాఖలు చేసారు. తనకు తెలియకుండా తల్లి, సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని పిటిషన్ లో జగన్ పేర్కొన్నారు. పిటీషన్లో విజయమ్మ, షర్మిల, జనార్దన్ రెడ్డిలను ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించకుండానే తమ పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ వాదన. జగన్, భారతీ, క్లాసిక్ రియాల్టీ పేర్ల మీద ఉన్న 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ వేసారు.

## ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన జరగాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా శొంఠి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాజరయ్యారు. షర్మిల మాట్లటాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన జరగాలి.కూటమి ప్రభుత్వాన్ని ఏపీసీసీ డిమాండ్ చేస్తుంది.బాబు,జగన్ ఇద్దరు కుల గణన జరుపుతాం అని హామీ ఇచ్చారు. కుల గణన జరిపి బీసీలకు న్యాయం చేయండని అన్నారు. మన మోడీ ఒక బీసీ. బీసీ బిడ్డ ప్రధాని అవ్వడం మనకు గర్వకారణమే . ఆయన బీసీ అయ్యి ఉండి..ఆయన మాత్రమే గర్వంగా ఉన్నాడు. బీసీలు మాత్రం గర్వంగా లేరని అన్నారు, కుల గణన కు బీజేపీ వ్యతిరేకం అన్నారు. బీజేపీ కి బీసీ ల పట్ల ప్రేమ లేదు. బీసీలు అంటే అట్టడుగున ఉన్న పేదవాళ్ళు. బీజేపీ అగ్రకుల పార్టీ. అదానీ,అంబానీ లకు, కార్పొరేట్ వాళ్లకు కొమ్ముగాసే పార్టీ. బీసీలు అంటే మోడీకి ఓట్లు వేసే యంత్రాలు. రాష్ట్రంలో కూడా చంద్రబాబు కి ప్రేమ లేదని అన్నారు. బీజేపీ కి గత 10 ఏళ్లుగా బాబు,జగన్ లు ఊడిగం చేస్తున్నారు. జగన్ సైతం బీసీలను మోసం చేశాడు. నా బీసీలు అని మోసం చేశాడు. ప్రతి ఏడాది 15 వేల కోట్లు ఇస్తా అన్నాడు. 5 ఏళ్లలో 75 వేల కోట్లు ఇస్తా అన్నాడు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 45 ఏళ్లు దాటిన బీసీ మహిళలకు 75 వేలు ఇస్తా అన్నాడు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.

## ఏసీబీకి దొరికిపోయిన మాకవరపాలెం రెవెన్యూ సిబ్బంది

**హైదరాబాద్ పెన్ పవర్:**మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడి చేసింది. లంచం తీసుకుంటూ విఆర్వో పరవాడ లక్ష్మణ్ రావు,తాడి కిరణ్ ఏసీబీకి దొరికిపోయారు. భీమా బోయినపాలెం గ్రామంలో 7.015 సెంట్ల భూమి మ్యుటేషన్ చేయడానికి 15000 లంచం డిమాండ్ చేసారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఏసీబీ కి చిక్కారు. డిఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు.

# ఈ నెల 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్.



**హైదరాబాద్ పెన్ పవర్:**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ఉదయం మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపల్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

భట్టి మాట్లాడుతూ నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్. ఈనెల 14 నుంచి ప్రారంభించాలని ఆదేశించారు.

మధిర పట్టణంలోకి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలి. రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు శివాలయం మీదుగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి. తడి పొడి చెత్త సేకరణకు ఇంటింటికి చెత్త డబ్బాలను పంపిణీ చేయండి. ప్రతిరోజు ఇంటింటి నుండి తడి పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలి. మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడానికి స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేయండి. మున్సిపల్ తో పాటు మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్, గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని కలెక్టర్కు ఆదేశాలిచ్చారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లి ఇంటర్నల్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి. మధిర మున్సిపాలిటీలోని చెత్త సేకరించే వాహనాల మూమెంట్ తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశం ఇచ్చారు.

అధునాతనంగా మధిర మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా డైమెన్షన్ వేయించాలి. ఖాళీ ప్లాట్ లలో చెత్తచెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలి. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం కూడా ఏర్పాటు చేయండి. మధిర మున్సిపల్ పరిధిలో రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమిషనర్ దే బాధ్యత. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలి. మధిర పట్టణంలోని వరద ముంపు ప్రాంతాల్లో సాచిరేషన్ పద్ధతిలో సిసి రోడ్లను పునరుద్ధరించాలని అన్నారు.

# త్వరలో ఆలయ బోర్డు ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు నాడు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అయితే ఈ సందర్భంగా ఆలయ అధికారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు నుండి అన్ని రికార్డుల్లో తప్పనిసరిగా అదొక్క మార్పు చేయాలని ఆదేశించారు. అంతేకాదు త్వరలో ఆలయ బోర్డు ఏర్పాటు చేస్తామని గుడ్ న్యూస్ కూడా చెప్పారు సీఎం. దీనితో ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారని, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్టకు టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావలసిన అన్ని చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. అలాగే యాదగిరిగుట్టలో గల గోశాలలోని గోవుల సంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకుని వచ్చే అంశాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోవాలని, అవసరమైతే టెక్నాలజీని కూడా గోసంరక్షణకు ఉపయోగించాలని సీఎం సూచించారు.అలాగే కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం లేనట్లు గుర్తించిన సీఎం, కొండపై నిద్ర చేసి భక్తులు ముక్కులు తీసుకునేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను సీఎం కోరారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనుల గురించి అధికారులు తెలుపగా, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని, బ్రహ్మోత్సవాలు నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేసేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించడంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు ప్రపోజల్స్ తో తనను కలవాలని అధికారులను సీఎం ఆదేశించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. అంటే నేటి నుండి యాదాద్రి బదులుగా యాదగిరిగుట్టగా ఆలయం ప్రాచుర్యంలోకి రానుంది. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో టీటీడీ స్థాయి బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించడంతో యాదాద్రి అభివృద్ధికి మరో ముందడుగు పడినట్లుగా భక్తులు భావిస్తున్నారు

# 54 అవతారాల్లో రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన ఒక యువతి సొంతం చేసుకుంది. ఒకే వ్యక్తి చిత్రాన్ని వేరు వేరు గెటప్‌లలో ఉన్నట్లు తెల్లని కాగితం పై పెన్సిల్ ఆర్ట్ వేస్తుంది. పెన్సిల్ ఆర్ట్ తో అద్భుతమైన చిత్రలేఖనం , కళాఖండాలు సృష్టిస్తూ.. వేలాది మందిని అబ్బుర పరుస్తుంది నిర్మల సాయిశ్రీ అనే యువతి. అయితే ఈసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంబంధించి 54 అవతారాల్లో అద్భుత కళాఖండాన్ని సృష్టించింది.తన తండ్రి ఒక ఫైన్ ఆర్ట్స్ కళాకారుడు. తండ్రి నుంచి అభిరుచి గా తీసుకున్న నిర్మల సాయిశ్రీ తాను కూడా చిత్రలేఖనం గీయడం ప్రారంభించింది. అల అలా.. తాను కూడా అద్భుతమైన పెన్సిల్ ఆర్టిస్ట్ గా ప్రావీణ్యం సాధించి ఎందరో మహానుభావుల చిత్రాలకు తన పెన్సిల్ ఆర్ట్ తో ప్రాణం పోసింది. ఎవరైనా ఆ చిత్రాలను చూస్తే.. జీవంతో ఉన్నాయా.. అని ఆశ్చర్యానికి లోనవుతారు. అలాంటి యువతి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్యంర్యంలో నవంబర్ 08 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పెన్సిల్ ఆర్ట్ సాయిశ్రీ చేతుల మీదుగా 3 నెలలు శ్రమించి 54 అవతారాల చిత్రాలను గీసి ప్రాణం పోసింది. సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలలో ఆ 54 అవతారాలు ఫోటో ఎగ్జిబిషన్ పెట్టి అభిమానులను, నాయకులను ఆకట్టుకుంటుంది.సీఎం రేవంత్ రెడ్డి ఇన్ని గెటప్స్ లో ఎలా ఉంటారా.. అని కూడా ఉత్సాహంతో చూసేందుకు వందలాది మంది అభిమానులు తరలి వస్తున్నారు. సత్తుపల్లిలోని ఏఎంసీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సిఎం రేవంత్ రెడ్డి పెన్సిల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ లో 54 పెన్సిల్ ఆర్ట్ చిత్రాలను ప్రదర్శించింది. పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు సత్తుపల్లి యువతి సాయిశ్రీ.